సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సోమవారం 01, ఏప్రిల్ 2024




## దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం ఎస్.కె.సాబీర్ పాషా

-ముస్లింలు తమ సంపదలో జకాత్ చెల్లించటం ఆవశ్యకం నయీమ్ ఖురేషి



2 లో..

## తెలంగాణ తిరుమల పాల్వంచ శ్రీనివాసగిరి

కళ్యాణానికి భారీ ఏర్పాట్లు తరలిరానున్న 50 వేల మంది భక్తులు







2 లో..

పాల్వంచ రురల్, సూర్య (మేజర్ న్యూస్ )-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీనివాస కాలనీ శ్రీని వాసగిరి పై వేంచేసి ఉన్న అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటే శ్వర స్వామి కళ్యాణానికి శ్రీనివాసగిరి ముస్తాబవుతోంది. ప్రతి సంవ త్సరం 50 వేల మంది భక్తులు తర లివచ్చే ఈ కళ్యాణానికి ఓ ప్రత్యేకత ఉంది. తెలంగాణ తిరుమలగా బాసి ల్లుతున్న శ్రీనివాసగిరి పైకి చేరుకోవా లంటే 1500 మెట్లు ఎక్కి తీరాల్సిందే..ఆదిశేషుని పడగ కింద గుహలో వెలసిన శ్రీనివాసుని దర్శించుకున్న భక్తులు కోర్కెలు నెరవేరుతాయనేది భక్తుల నమ్మకం.

## చర్ల పెట్రోల్ బంక్ లో మాయాజాలం

-నిర్వాహకుల ప్రోద్భలం తోటి జరుగుతున్నా సిబ్బంది మీద నెట్టేస్తున్న వైనం





2 లో..

చర్ల, సూర్య( మేజర్ న్యూస్ )- పెట్రోల్ బంకులు వినియోగదారులను మోసం చేస్తున్న తీరు పలుచోట్ల బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా చర్ల మండలం కేంద్రంలోని శ్రీ సీతారామ ఆయిల్ బంక్ లో ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.

## బూటకపు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించండి

- బ్రాహ్మణీయ హిందుత్వ పాసిస్టు బిజెపిని తన్ని తరమండి
- బ్రాహ్మణీయ హిందుత్వ పాశిష్టు బిజెపితో ఉండే పార్టీలన్నింటినీ తన్ని తరమండి
- -భారత కమ్యూనిస్టు పార్టీ( మావోయిస్టు) ఆజాద్ పేరిట లేక విడుదల

2 లో..



చర్ల , సూర్య( మేజర్ న్యూస్)-బూటకపు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించాలని సీపీఐ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్ పేరుతో ఆదివారం మీడియాకు ఓ లేఖ విడుదల చేశారు. హిందుత్వ ఫాసిస్టు భారతీయ జనతా పార్టీని, దాని మిత్రపక్షాలను, వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

ఎస్పీ రోహిత్ రాజు

పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని పిఆర్ ఫంక్షన్ హాల్ నందు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.



2 లో..

# తెలంగాణ తిరుమల పాల్వంచ శ్రీనివాసగిరి







తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి కూడా ఈ ఆలయానికి భక్తులు తరలివస్తుంటారు. ప్రతి శని ఆదివారాల్లో వెయ్యి మంది భక్తులు స్వామివారిని దర్శించుకుం టారు. గుట్టపైన ప్రతి వారం తలనీలాల సమర్పణ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివస్తారు. కార్తీక మాసంలో ప్రతి శనివారం శ్రీనివాసగి రి పై భక్తులకు అన్నదానం ఉంటుం ది. కాకతీయుల కాలంలో ఆవిర్భ వించిన ఈ ఆలయం ఆదరణకు నోచుకోకపోవడంతో 2007లో భక్త సమాజ మండలి ఏర్పాటై కోట్లాది రూపాయల వ్యయంతో దాతల సహకారంతో గుట్టపైకి 1600 మెట్లు నిర్మించారు. రహదారి మార్గం లేకున్నా ఈ గుట్టపైకి భక్తులు మెట్ల మార్గంలో వెళ్లి స్వామివారిని దర్శిం చుకుంటారు. ప్రతిరోజు దీప దూప నైవేద్యాలు స్వామివారికి సమర్పిం చడం గత రెండు దశాబ్దాలుగా కొ నసాగుతోంది. కళ్యాణం సందర్భంగా నెలరోజుల పాటు భక్త సమాజం మం డలి ఏర్పాట్లు చేస్తుంది. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో మాదిరిగా గుట్ట వెంకన్న కళ్యాణానికి పసుపు కొట్టి ముత్యాల తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తుంటారు. ఈ ఆలయాన్ని చిన్న జీయర్ స్వామి , జిల్లాకు సంబంధించిన తాజా మాజీ ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, డాక్టర్ తెల్లం వెంకటరావు , సండ్రా వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావులు సందర్శించారు. ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణానికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.మస్తా న్ రావు తహసిల్దార్ గా పనిచేసిన కాలం నుంచి ఈ తంతు కొనసాగు తోంది. ప్రాచీన చరిత్ర కలిగిన ఈ ఆలయంలో స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తు లు మోకాళ్ళపై నడిచి వెళుతుంటారు. కొత్తగా పెళ్లయిన దంపతులు సైతం కాలినడకన ఈ ఆలయానికి వెళుతుంటారు. మహిమాన్వితుడైన వెంకటేశ్వర స్వామి దర్శనానికి వివి ధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కో సం భక్త సమాజ మండలి అనేక ఏర్పాట్లు చేస్తుంది. స్వామి వారి కళ్యాణ ప్రచారానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రచార రథంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటు నిర్వహించే స్వామివా రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుతారు. స్వామి వారి కళ్యాణం యాగం, పూర్ణాహుతి,రథయాత్ర కార్యక్రమాలకు పెద్ద ఎత్తు న భక్తులు తరలివస్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రసిద్ధి చెందిన పూ జారులు ఈ నాలుగు రోజులు ప్రత్యే క పూజలు పూజల్లో పాల్గొంటారు. రథయాత్ర సందర్భంగా భక్తులే శ్రీనివాసగరించి పాల్వంచ పట్టణం లోని నలుమూలలకు కాలినడకన రధాన్ని లాగటం విశేషం. కళ్యాణాన్ని పురస్కరించుకొని పట్టణంలో 40 ప్రాంతాల్లో నగర సంకీర్తన కార్యక్ర మాన్ని నిర్వహిస్తారు. శ్రీనివాసగిరి గుట్టపై రెండు ఎకరాల స్థలంలో చలువ పందిళ్ళు వేసి తాగునీటి సౌకర్యాన్ని, గుట్టపైన పాదాల మం డపం వద్ద 25 వేల మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహి స్తారు.చిన్నా పెద్ద తారత మ్యం లేకుండా వృద్ధులు సైతం గుట్టపైకి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెందుతారు. ప్రతి సంవత్సరం స్వామివారి గర్భగుడిలో అనేక వింతలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు నగేష్ కుమార్ శర్మ తెలిపారు.ఈ ఆలయంలో ఏడాది పొడవునా పూజలను ఫణి రాజాచార్యులు నిర్వ హిస్తారు. భక్త సమాజ మండలి అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల లక్ష్మణాచార్యులు, ధర్మపురి రాము, బాధ్యులు ప్రత్యేక ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసో సియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్ ప్యా కెట్లు పంపిణీ చేస్తారు. స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ పులిహోర పంపిణీ చేస్తారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి - ఎస్పీ రోహిత్ రాజు





ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా భాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు.శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని సూచించారు.పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయటం గొప్ప వరమని అన్నారు. నిబద్ధత,బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఏఎస్ఐ ప్రసాద్ క్రమశిక్షణతో పోలీస్ శాఖకు అందించిన సేవలను,ఆయన పనితీరును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు.అనంతరం ఆయనను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,సిఐలు నాగరాజు,వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్,రమేష్,ఇంద్రశేనా రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై నరేష్ఎస్సైలు రమణా రెడ్డి, ప్రవీణ్,, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం ఎస్.కె.సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ఇస్లాం మూల స్తంబాలలో జకాత్ చాలా ముఖ్యమైనదని ఉర్దూఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ స్థానిక కూలి లైన్ లోని అభూ ఉభేదా బిన్ జర్రా ర.అ మస్జిద్ లో ఉర్దూఘర్ కోశాధికారి మొహమ్మద్ ముఖిత్ జావిద్ సాటే ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు .ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,నయీమ్ ఖురేషి మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రమజాన్ నెల ఉపవాస లక్ష్యమని, ఇస్లామ్ లో నమాజ్, ఉపవాసం, హజ్ ఎంత ముఖ్యమైనవో అలానే జకాత్ కూడా ఒకటని, సంపన్న వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపదలో నుండి 2.5 శాతం జకాత్ చెల్లించటం ఆవశ్యకమని, దీని ద్వారా నిరుపేదలకు చేయుత అందించడం జరుగుతుందని , ఎవరైతే కడుపునిండా తిని తన పొరుగువాడు ఆకలితో అలమటించిన పట్టించుకోకుండా ఉంటాడో అతను ముస్లిం కాడని మోహమ్మద్ ప్రవక్త (స.అ.సం) బోధనలు మనకు ఆదర్శమని అన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని ,రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని, రంజాన్ ను దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం లకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అభూ ఉభేదా బిన్ జర్రా ర.అ మస్జిద్ అధ్యక్షుడు ఎం.డి.ఇస్మాయిల్ , బిడిపిఎస్ సలీమ్ ,ఎం.డి.బుర్హాన్, ఇమామ్ అబుల్ కలాం రాశాధి, ఇంమ్రాన్ , తాజుద్దీన్ , మోబిన్, అజిమ్ ,మొమిద్, జుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించండి

ప్రజలను మళ్లీ మోసం చేసి అధికారం దక్కించుకోవడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ, న్యాయ వ్యవస్థల స్వేచ్ఛను మోదీ దెబ్బతీశారని లేఖలో ఆరోపించారు. మళ్లీ ఎన్నికల నగారా మోగింది ఇక్కడ చూసిన ఎన్నికల కోలాహలం నెలకొన్నది బిజెపి ఈసారి కూడా దేశంలో మాదే అధికారం అని విర్రవీగుతుంది రెండు రాష్ట్రాల్లో అటు జగన్ మోహన్ రెడ్డి ఇటు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మాదే రాజ్యం అంటూ వ్యవహరిస్తూ ప్రత్యర్థులను అభ్యర్థులను లేకుండా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు 75 ఏళ్లు దాటిన స్వతంత్ర దేశంలో ఎన్నికలు పేద బ్రతుకులు ఏమి మార్చాయో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పేదలకు ఏమి మేలు చేసిందో వారే చెప్పాలి ప్రజలు కూడా ఆలోచించాలి, కేవలం పెట్టుబడుదారులు ప్రజాస్వామ్య ఏజెంట్లు ఎన్నికల్లో గెలిచి వారి ఆస్తిపాస్తులను లెక్కలేనన్ని కోట్లు కూడా పెట్టుకునేందుకు ఈ ఎన్నికలు పనికి వచ్చాయే తప్ప ప్రజల కష్టాలు సమస్యలను పరిష్కరించి దేశం అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడలేదన్నది నగ్న సత్యం, రెండు రాష్ట్రాల్లో ఉన్న బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ వైసిపి టిడిపి పార్టీలు ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నాయి అందుచేతనే ఈ బూటకపు పార్లమెంటరీ ఎన్నికలను బహిష్కరించాలని ప్రజలకు మా పార్టీ పిలుపునిస్తుందని తెలిపారు బుడగలు గానే తేలిపోతున్నాయని రాష్ట్రంలో ప్రజల భూమి తాగునీటి వైద్యం విద్య నిరుద్యోగం ఆకలి సమస్యలు తీర్చేందుకు ఏ ఒక్క పార్టీలు లేవని ప్రజారాజ్యాధికారాన్ని సాధించుకోవటానికి నూతన ప్రజాస్వామిక విప్లవం లో ప్రజలు భాగస్వాములు కావాలనిజగన్ పిలుపునిచ్చారు.

## చర్ల పెట్రోల్ బంక్ లో మాయాజాలమం



ఒక వాహనదారుడు తన వాహనంలో పూర్తిగా పెట్రోలు అయిపోయి వాహనాన్ని తోచుకుంటూ బంకు వద్దకు వెళ్లాడు, సదర్ వ్యక్తి తనవాహంలో 300 పెట్రోల్ కొట్టమన్నాడు, ఏంటి 300 కు ఇంత తక్కువగా వచ్చిందని అనుమానం వచ్చిన ఆ వ్యక్తి బాటిల్లో తీసి చూసుకున్నాడు 200 రూపాయల పెట్రోలు కూడా ఉండక పోవడంతో ఏంటి ఇంత తక్కువగా వచ్చింది అని సిబ్బందిని నిలదీశాడు. నిర్లక్ష్యంతో సిబ్బంది సమాధానం ఇస్తూ దురుసుగా ప్రవర్తించారు. ఇంతలో పెట్రోల్ బంక్ నిర్వాహకుడు తన ప్రమేయం లేకుండా జరిగినట్లుగా సిబ్బందిని బెదిరించసాగాడు, సదరు నిర్వాహకుడు వినియోగదారునితో సర్ది చెప్పాడు వాహనదారుడు తిరిగి వెళ్తూ స్వంత వాహనాలకు పెట్రోల్, డీసెల్ ఈ బంక్లో వినియోగిస్తానని, రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సిబ్బంది, నిర్వాహకులు మోసానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లో జరుగుతున్నా మోసాలను తూనికలు, కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించి, ఇలాంటివి పునరావృతం కాకుండా మండల ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు మండల ప్రజలు కోరుతున్నారు.

# కిమ్స్ హాస్పిటల్, భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం**



పినపాక సూర్య (మేజర్ న్యూస్ )-కిమ్స్ హాస్పిటల్ భద్రాచలం వారు అందించే ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిమ్స్ హాస్పిటల్ నిర్వాహకులు చేవా శివరామకృష్ణ, బాబు రెడ్డి అన్నారు. ఆదివారం కిమ్స్ హాస్పిటల్, భద్రాచలం ఆధ్వర్యంలో పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పేదల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 500కుపైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కురం రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌకర్యార్థం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలున్న ప్రాంతంలో వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరంలో 18రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈసీజి, ఈఎంటీ, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత నిరుపేదలకు నాణ్యమైన వైద్యం, ఉచిత మందులు అందించడమే కాకుండా వారి గడప వద్దకు చేరుకోవాలనే లక్ష్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆదిములం కిరణ్ కుమార్ (న్యూరాలజిస్ట్), హరికృష్ణ( జనరల్ మెడిషన్),ప్రసాద్ రాజు (ఎముకలు, కీళ్లు వైద్యులు) గోళ్ళ అనూష (చర్మ వ్యాధి నిపుణులు) తోపాటు పలు రకాల వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ అకౌంటెంట్ వెంకటేష్, మార్కెటింగ్ మేనేజర్లు వెంకటేశ్వరరావు,రవి, హాస్పటల్ సిబ్బంది, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకుడు గట్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిలువెత్తు సహాయం రామాచారి కుటుంబాన్ని ఆదుకున్న సంఘం



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ కుటుంబాన్ని పోషించలేని నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు మండల కేంద్రంలోని మల్లారం గ్రామం వద్ద ఉన్న డబల్ బెడ్ రూమ్ లో ఇళ్ల సమీపంలో గుడిసెను ఏర్పాటు చేసుకొని నివాసముంటున్న దాగం రామాచారి కి ముగ్గురు కూతుళ్లు సంతానం, మతిస్థిమితం లేని భార్య తో పలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రామాచారి కుటుంబానికి జిల్లాలోని పాల్వంచ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు అంజి చారి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులైన బియ్యం పప్పు కూరగాయలను వితరణ చేశారు ఈ సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు దాస రోజు రామారావు మాట్లాడుతూ గూడు లేని నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం సహకారం అందించి ప్రభుత్వం అమలు చేసే ఇందిరమ్మ ఇల్లును ఏర్పాటు చేసి, చేతివృత్తి చేసుకునే రామాచారికి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కోడూరు నాగేశ్వరరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జీయర్ మఠం నందు జరిగిన ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశం




భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్ )-భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి జీయర్ మఠం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ చతుర్ధ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చారు గుళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్ష ఎన్నికలు ఏప్రిల్ 2024 లో నిర్వహిస్తామని తెలియజేశారు,గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ద్వారా చేసినటువంటి విద్యా వైద్య వివాహ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు బీద ఆర్యవైశ్యులకు భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ కృష్ణమూర్తి సహకారంతో వ్యక్తిగత రుణాలు 50 వేల రూపాయలు తక్కువ వడ్డీతో మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో వాటర్ బాటిల్స్ బిస్కెట్ ప్యాకెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రతి ఒక్క మండలం పట్టణం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులకు మహాత్మా గాంధీ వర్ధంతి జయంతి పొట్టి శ్రీరాములు వర్ధంతి జయంతి వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం జయంతి ఉత్సవాలు జరిపించే విధంగా దిశా నిర్దేశం చేస్తూ, కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల్లో ముందున్నదని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ నూతన మరియు మాజీ మండల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులకు సన్మాన కార్యక్రమం అదేవిధంగా జిల్లా మహాసభ మహిళా విభాగ్ యువజన సంఘం సభ్యులకు సన్మానం దుశ్శాలువా , శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ప్రతిమతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోశాధికారి పల్లెర్ల చంద్రశేఖర్ చింతల వినోద్ కుమార్, యశోద రామచంద్రరావు, ప్రథమ ఉపాధ్యక్షులు చారుగుళ్ల వెంకటనాగభూషణం ,వందనపు సత్యనారాయణ మహంకాళి గోపాలకృష్ణ, ఉడత నగేష్ కుమార్ సముద్రాల అనిల్ కుమార్ పెనుగొండ సంతోష్, జిల్లా యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు సూరే వెంకట చెంచు సుబ్బారావు, సంకా కృపాకర్, నాళ్ళ సాయిబాబు, మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు శ్రీమతి పెండ్యాల రోజా లక్ష్మి, మిర్యాల నాగ శ్రీలత ,చారుగుళ్ళ పుష్పవతి , పలువురు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన అభాగ్యుడు

**– ఆర్థిక సహాయం కోసం ఎదురు చుస్తున్న నిరుపేద**

**– వైద్య, కుటుంబ పోషణ కోసం అల్లాడుతున్న నాగుల్ మీరా**




చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–చంద్రుగొండ మండలం ఇంద్రనగర్ కు చెందిన షేక్ నాగల్ మీరా 28 సంవత్సరాలు రెండు సంవత్సరాల క్రితం ఓ ప్రమాదంలో అతని నడుము విరిగింది అప్పటి నుంచి ఎన్ని లక్షల ఖర్చు పెట్టినా కూడా అతను సాధారణ స్థితికి రాకపోవడంతో ఆర్థికంగా చితికి పోయాడు. ప్రస్తుతం అతని పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇటు వైద్య సేవలకు డబ్బులు లేక, అటు ఇళ్ళు గడవడం కూడా ప్రశ్నార్థకంగా మారింది. దీంతో అతను దాతలు సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తే అతని వైద్యంతో పాటు. వారి కుటుంబం పోసన కూడా గడుస్తుందని వేడుకుంటున్నాడు. అతని పరిస్థితిని గమనించి దాతలు ఎవరైనా ముందుకొచ్చి గూగుల్ పే, ఫోన్ పే నెంబర్ 9703890408 కు సహాయా సహకారాలు అందించగలరని వేడుకుంటున్నాడు.

# నీతి నిజాయితీ కి మారు పేరు హెడ్ కానిస్టేబుల్ కేవీయస్ రంగారావు.పదవీవిరమణలో. సీఐ జితేందర్ రెడ్డి





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల రక్షణ కోసం రాత్రి అనకా పగలు అనకా విధి నిర్వహణలో రక్షక కవచం లా విధులు నిర్వహించి నిజాయితీకి మారుపేరుగా పేరుగాంచిన కెవిఎస్ రంగారావు మహెూన్నతమైన వ్యక్తి అని అశ్వరావుపేట సీఐ జితేందర్ రెడ్డి అన్నారు దమ్మపేట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఆదివారం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పదవీ విరమణ వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సై కిషోర్ రెడ్డి రంగారావు దంపతులకు శాలువాతో సత్కరించి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు పలికారు అనంతరం సీఐ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని విధి నిర్వహణలో ప్రజలకు ఎటువంటి సేవ చేసేమనేదే ముఖ్యమని అన్నారు ప్రజల చేత మన్ననలు పొందిన ప్రతి ఉద్యోగి జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ పై భద్రాచలం పిఎస్ నందు కేసు నమోదు

**- రామాలయ గర్భగుడిలో ఫోటోలు తీసిన ఘటనపై రామ భక్తులు ఆగ్రహా**
**-నిబంధనలకు వ్యతిరేకంగా మూలవరుల ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వైనం..**
**-గర్భగుడి ఫోటోలు సోషల్ మీడియాలో కలకలం రేపిన ఘటనపై స్పందించిన టెంపుల్ ఈవో.**
**- భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆలయం ఈవో..**
**- బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ పై కేసు నమోదు చేసిన పోలీసులు..**



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్ ):- మహబూబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి సీతారామ నాయక్ పై భద్రాచలం పోలీస్ స్టేషన్ లోపోలీసులు కేసు నమోదు చేశారు.. శనివారం భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆయన సందర్శించారు. ఈ క్రమంలో ఆయనతోపాటు మరికొంతమంది ఆలయంలోకి ప్రవేశించారు. గర్భగుడిలో పూజా కార్యక్రమం నిర్వహిస్తుండగా రామాలయ నిబంధనలకు వ్యతిరేకంగా పూజలకు సంబంధించి చిత్రీకరణతో పాటుసీతారాంనాయక్ ఫోటోతో కూడిన ఒక చిత్రం సోషల్ మీడియాలో కలకలం రేపింది.. దేవస్థానం అధికారులు సిసి ఫుటేజ్ ల ద్వారా గుర్తించి ఈ ఘటనపై భద్రాచలం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మహబూబాబాద్ కు చెందినఓవ్యక్తి సెల్ఫోన్ ద్వారా చిత్రీకరించి సీతారాం నాయక్ ఉన్న ఫోటో బయట సోషల్ మీడియాలో వైరల్ కావడంతో భక్తులు ఆగ్రహించారు. సెల్ఫోన్ ద్వారా చిత్రీకరించి ఫోటో సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆ వ్యక్తి ఎవరు అన్నది స్పష్టంగా లేకపోవడంతో పోలీసు విచారణలో బయటపడుతుందని చెప్తున్నారు.. రామాలయం గర్భగుడిలో ఫొటోలు తీయడం నేరం అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ఫోటోలు తీయనివ్వడం లేదు. భక్తులుఎవరైనా సెల్ ఫోన్లు తీసుకుని వస్తే వాటిని ఆలయ ప్రవేశమార్గంలో ఉన్న కౌంటర్లలోడిపాజిట్ చేయాల్సి ఉంది. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్ల కూడా ఏర్పాటు చేశారు.కానీ శనివారం రామాలయం గర్భగుడి మూలవరుల ఫోటో చిత్రీకరణ చేయడం కోసం రామాలయం లోపలికి సెల్ఫోన్ ఆ వ్యక్తి ఎలా తీసుకుని వెళ్లగలిగాడని పలువురు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.. ఎస్పీఎఫ్ సెక్యూరిటీ గాడ్స్ సిబ్బంది రామాలయంలో విధులు నిర్వహించడానికి పెద్ద సంఖ్యలోని ఉన్నారు. ఇంత బందోబస్తు మధ్యలో సదరు వ్యక్తి సెల్ ఫోన్ గుడి లోపలికి ఎలా తీసుక వెళ్ళగలిగాడు వీరు ఎందుకుసెల్ఫోన్లను తనిఖీ చేయ లేదు. ఇక్కడ భద్రత సిబ్బంది నిర్లక్ష్యమే కారణమా? అని ఫోటోలు తీయడం దీనిపై రామభక్తులు తీవ్ర ఆందోళనకుల కు లోనయ్యారు. ఈ విషయములో ఆలయ అధికారులపై ఇందుకు సంబంధించిన మెమో జారీ చేసినట్లు సమాచారం.. ఈ ఘటనపై ఆలయ అధికారులు కూడా సీరియస్ గానే ఉన్నారు.. గర్భగుడి ఫోటోలు తీయడం నేరం చాలా కాలంగా ఇలా ఫోటోలు తీయని ఇవ్వడం లేదు దీనికి సంబంధించి యాక్టివ్ ఉందా లేదా అన్నది తేలాల్సి ఉంది.. గర్భగుడి ఫోటోలు తీసే వ్యక్తిని భద్రత సిబ్బంది ఎందుకు ఆ సమయంలో గుర్తించలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# బోడును మండలంగా ప్రకటించాలి

**- పూర్వ విద్యార్థుల డిమాండ్**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి నుంచి బోడును వేరుగా చేసి మండలంగా ప్రకటించాలని బోడు ఉన్నత పాఠశాలలో చదివిన పదో తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు డిమాండ్ చేశారు. మొదటి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఏటా మార్చి నెలలో ఒక రోజు అందరూ కలసి ఆనందంగా గడుపుతారు. అందులో భాగంగా వారు జిల్లాకు సమీపంలోని పాములేరులో పూర్వ విద్యార్థులు కలిసి ఒక రోజు సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చిరకాల వాంఛ బోడు మండలమని దానిని ఏర్పాటు చేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం గుర్తించి కొత్త మండలంగా ప్రకటించాలని కోరారు. ఏటా తామంతా ఎక్కడ ఉన్న అందరం కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. అప్పటి విద్యార్థులు పోతుగంటి వీరభద్రం, పూనెం నాగేశ్వర్ రావు, ఈసం రామస్వామి, దొమ్మాటి నరేంద్రాచారి, మురికి సర్వేశ్, బానోత్ గోవింద్ లు పాల్గొనగా, కొంత మంది విద్యార్థులు అనేక కారణాలతో రాలేక పోయారని తెలిపారు. ఇలా కలవడమే కాకుండా వారు తమ పూర్వ ఉపాధ్యాయులను కూడా పిలిచి తమ ఆనందాన్ని పంచుకోవడం విశేషం.

# బాలాజీ ఆలయ హుండీ లెక్కింపు...



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని ప్రసిద్ధ వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి 5 లక్షల 11 వందల 43 రూపాయల ఆదాయం చేకూరిందని, హుండీ ద్వారా 3 లక్షల 30 వేల 8 వందల 8 రూపాయలు, దర్శనం టికెట్ల ద్వారా 67 వేల 7 వందల 80 రూపాయలు, షాపుల ద్వారా 91 వేల 1 వంద రూపాయలు, కళ్యాణ కట్నాలు 11 వేల 4 వందల 55 రూపాయలు, కళ్యాణ రసీదు 9 వేల 9 వందల 28 రూపాయలు వచ్చాయని, గత సంవత్సరం కంటే 3 వందల 84 రూపాయలు ఆదాయం ఎక్కువ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంటలో పూల పంట సాగు పై అవగాహన సదస్సు

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -పరిధిలోని మారుమూల కొండరెడ్ల గిరిజన ప్రాంతమైన పూసుకుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం, భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ న్యూఢిల్లీ వారి సంయుక్తంతో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ హైదరాబాదు వారి పర్యవేక్షణలో గ్రామ గిరిజనులకు పూల పంట సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా వెయ్యి రూపాయలు విలువ చేసే పంట విత్తనాలు మరియు సాగు చేసే వివరాల పుస్తకాలను, జీవన ఎరువులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రణీత్ కుమార్, డాక్టర్ విజయలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి రవీంద్ర, ప్రశాంత్, చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# నమ్మిన సిద్ధాంతం కోసం చివర వరకు పోరాడిన గండి యాదన్న

**- ఘనంగా నివాళులు అర్పించిన న్యూ డెమోక్రసీ నాయకులు**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-నమ్మిన సిద్ధాంతం కోసం జీవి తాంతం పనిచేసి అమరుడైన గండి యాదగిరి ఆదర్శప్రాయు డని,ఆయన విప్లవోద్యమ అభి వృద్ధిలో ముఖ్యంగా ఇల్లెందు ప్రాంత విస్తరణలో ముఖ్యమైన పాత్ర పోషించాడని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జడ సత్యనారాయణ,సిపిఐ(ఎం. ఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎదళ్లపల్లి సత్యం అన్నారు. ఆదివారం నాడు ఇల్లందులో జరిగిన యాదన్న సంతాప సభలో వారు మాట్లాడారు. యాదన్న మరణం పార్టీకే కాక వివిధ ప్రజలకు తీరని నష్టమని అన్నారు. గండి యాదన్న విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ గండి యాద గిరి అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందగా, ఆయన భౌతిక కాయాన్ని పట్టణంలో ఊరేగించారు. విప్లవోద్యమ కేంద్రమైన మాణి క్యారం గ్రామంలో పుట్టి పార్టీకి ప్రతిఘటన పోరాట దళాలకు ఎంతో అండగా ఉన్నాడని,అనేక నిర్బంధాలను ఎదుర్కొని పార్టీ ఆదేశాల మేరకు రో%శీ%పేడు,కారేపల్లి రాఘబొయినగూడెం తదితర ప్రాంతాలలో పనిచేశారని వారు తెలిపారు.న్యూడెమోక్రసీ కార్యకర్త లపై ప్రతిఘటన పోరాట దళాలపై శత్రు దాడులను,ప్రభుత్వ నిర్బంధాన్ని మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొన్న యాదన్న పార్టీ వెనుక నిలిచారని వారు అన్నారు. అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులు అనేకం ఉన్నప్పటికీ ఆయన పార్టీలో కడదాకా నిలిచాడని అన్నారు.చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు గానే బతికిన కామ్రేడ్ యాదన్నకు వారు విప్లవ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం. ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు జె.సీతారామయ్య, ప్రగతి శీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్,ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి ఎం.డి.రాసుద్ది న్,పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి నోముల భానుచందర్,ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ రేల్ల నాగల క్ష్మి,కిన్నెరరాజన్న,రావూరిఉపేంద ర్ రావు,కొండపల్లి శ్రీనివాస్, బయ్యా వరప్రసాద్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.



# తిప్పనపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**- ఆటోను ఢీ కొట్టిన కారు పరువురికి గాయాలు**





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొత్తగూడెం వైపు నుంచి చంద్రుగొండ వస్తున్న ఆటోను వియ్యం బంజర్ నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో ఆటో రోడ్డు పక్కకు పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న రామవరానికి చెందిన కే కుమార్ కు గాయాలు కావడంతో వెంటనే స్థానికులు 108 కి సమాచార అందించారు. సమాచారం అందుకున్న 108 ఈఎంటి రమేష్, పైలట్ నరసింహారావు క్షతగాత్రుని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

# కోష్టాల గ్రామంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

ఈస్టర్ వేడుకలను వైరా మండల ప్రజలు ఘన ంగా కొనియాడారు వైరా మండల పరిది, లోని కష్టాల గ్రామంలో సిలువ గిరి కొండపై ఈస్టర్ వేడుకలను ఆ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఈస్టర్ ప్రార్థనలో నిర్వహించారు ఏసుక్రీస్తు పునరుత్తాన మహెూత్సవ శుభాకాంక్షలు ఒకరు నొకరు తెలియజేసుకున్నారు. అనంతరం వేముల బాబురావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో వేముల రమేష్, సురేష్ , రాజా, విక్రమ్, దిద్దిబాబు భాస్కరరావు , విజయకాంత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో సాయి వివేక భారతి స్కూల్ రికార్డు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కొత్త లింగాల సాయి వివేక భారతి స్కూల్లో చదివిన గండికోట మల్లీశ్వరి. జాస్తి పల్లి. గుగులోతు భార్గవ్ బండి పాడు కు నవోదయలో సీటుకు ఎం పికైనట్టు స్కూల్ ప్రధానోపాధ్యా యులు ఒక ప్రకటనలో తెలిపారు

# గౌరవంగా పదవీ విరమణ పొందడం అదృష్టం : ఏసీపి

## –ఏ ఎస్. ఐ రాయపుడి శౌరికి ఘనంగా పదవి విరమణ వీడ్కోలు...



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని వైరా ఏ.సి.పి రహమాన్ అన్నారు. ఆదివారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాయపూడి శౌరి పదవి విరమణ సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్ నందు సహ ఉద్యోగులు పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏసిపి రహమాన్, మధిర సి.ఐ డి. మధు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించడం అభినందనీ యం అన్నారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. పోలీస్ డిపార్ట్మెంట్లో సుమారు 35 సంవత్సరాలుగా సేవలు అందించి అధికారుల, తోటి ఉద్యోగుల మన్ననలు పొంది ఉద్యోగ విరమణ చేస్తున్న రాయపుడి శౌరికి శు భాకాంక్షలు తెలియజేసి, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సంధ్య ,రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, ఎర్రుపాలెం ఎస్సై , టౌన్ పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ చేస్తున్న రాయపుడి శౌరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఖమ్మలో కమలం వికసించడం ఖాయం

## –ఒక్క అవకాశం ఇవ్వండి ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తాం

## –బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్,తాండ్ర వినోద్ రావు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మంలో విజయకేతనం ఎగురవేసి భారతీయ జనతా పార్టీ చరిత్ర సృష్టించబోతోందని ఆదివారం పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్యనా యకులు , కార్యకర్తల సమావేశంలో వక్తలు గట్టి ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పార్టీ గెలిచే 400 పైగా స్థానాల్లో ఖమ్మం కూడా ఉండేందుకు ప్రతి కార్యకర్తా శక్తివంచన లేకుండా కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి కూడా మోడీ సర్కార్ వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు విశదీకరించేందుకు కృషి చేయాలని ఆయన నాయకులకు, కార్యకర్తలను సూచించారు. " ఈ ఎన్నికల్లో మోడీ గారే ఇక్కడ... ఖమ్మంలో... పోటీ చేస్తున్నారన్న భావనతో పనిచేయండి అని ఈ ఎన్నికల్లో దేశంలో బీజేపీ 370, ఎన్డీఏ 400 పైగా స్థానాల్లో గెలుస్తాయనీ. అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుంది," అని అయన కార్యకర్తల కరతాళధ్వనుల మధ్య పేర్కొన్నారు.ఖమ్మం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ–తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా జిల్లాకు ఎన్నో పథకాలు తీసుకుని వస్తానని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్తా తానే ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అనే విధంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. బూత్ లెవల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. "ఓటర్లు గతంలో కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారు.

బీఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారన్నారు. కమ్యూనిస్ట్ లకు అవకాశం ఇచ్చారు, ఈ ఒక్క అవకాశం నాకు ఇస్తారన్న నమ్మకం నాకుంది," అని వినోద్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చరిత్రలో మొదటి సారి బీజేపీ ఎంపీ సీటు గెలవబోతుంది అన్నారు. గడిచిన 60 ఏళ్లలో కాంగ్రెస్ , బీఆర్ ఎస్ పార్టీలు జిల్లా ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ఈ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మధ్యనో, బీజేపీ, కాంగ్రెస్ మధ్యనో జరగడం లేదని , బీజేపీ పార్టీకి, కుటుంబ పార్టీల మధ్య ఎన్నిక జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ, గ్యారెంటీలను అన్నింటినీ విస్మరించిందన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ పార్టీ విజయమే ధ్యేయంగా అహరహం అవిశ్రాంతంగా కృషిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారీ శ్రీకాంత్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ రంగా కిరణ్ జిల్లా నాయకులు జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ భక్తుల పాదయాత్ర

## –పేరువంచ నుంచి ,భద్రాచలం వరకు రామ భక్తులు కాలినడకన పాదయాత్ర





**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (31) :**

మండల పరిధిలోని పేరువంచ గ్రామం నుండి ఆదివారం భద్రాచలం వరకు వంద మంది రామ భక్తులు పాదయాత్ర మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలినడకతో ప్రయాణం చేస్తున్న భక్తులకు, పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోనబోయిన గోపాలరావు కొంత ఆర్థిక సహాయంతో భక్తులకు అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు, అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు అతని ప్రధాన అనుచరులు యాసా శ్రీ కాంత్ ముఖ్య అతిథిగా ని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, గాదె కిరణ్,పగడాల నరేష్, ఆవుల తిరుపతిరావు, బడుగు వెంకటేశ్వరరావు,మురళి పసుమర్తి ప్రధాన అనుచరులు కల్లూరు కాంగ్రెస్పార్టీ యువ నాయకులు యాసా శ్రీకాంత్, నోటి కృష్ణారెడ్డి, తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, బొల్లం ఉపేందర్ గౌడ్, గ్రామస్తులు, రామభక్తులు పాల్గొన్నారు.

# నర్వనేని వారి వివాహ వేడుకల్లో సండ్ర



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (31) :**

మండల పరిధి, తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన నర్వనేని చిన్న అంజయ్య కుమారుడు చిరంజీవి రాకేష్ వివాహ వేడుకకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై రాకేష్ ను ఆశీర్వదించారు. వీరితో పాటు జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య వారి కుటుంబ సభ్యులు, ఆదినారాయణ, ప్రసాద్, మాజీ సర్పంచ్ సుబ్బారావు, దర్గయ్య తదితరులున్నారు.

# ప్రజలకు త్రాగునీరు,రైతులను సాగు నీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

- రైతులకు ఎకరానికి రూ.30 వేలు ఇచ్చి అన్నదాతలను ఆదుకోవాలి
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14-15 సీట్లు గెలుపొందడం ఖాయం
- విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ,ఎం.పిలు నామా, వద్దిరాజు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజలకు త్రాగు, రైతులకు సాగనీరు అందించాలని కోరుతూ బి.ఆర్.ఎస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నేతల అధ్వర్యంలో పాలేరు, నేలకొండపల్లి లో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఖమ్మం బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ,కేసిఆర్ అంటేనే కాలువలు, చెరువులు, నదులు అని ఆయన లేకపోతే నీటి ఎద్దడి వస్తుందని కేవలం 4 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందన్నారు.కేవలం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల వచ్చిన కరువుగా దీనిని గుర్తించాలనీ,మన చేతుల్లో ఉన్న వ్యవస్థలను మనం 10 ఏళ్లు భద్రంగా కాపాడుకున్నా మన్నారు.నాగార్జున సాగర్ లో ఉన్న నీళ్లను తాగునీటి గా తీసుకోలేని పరిస్థితి నేటి ప్రభుత్వానిదని,రాష్ట్రంలో పంటలు ఎండిపోవడమే కాదు, తాగునీటికి కూడా సమస్యలు వచ్చాయనీ,గడచిన 10ఏళ్లలో ఎప్పుడైనా ఈ పరిస్థితి వచ్చిందా ప్రజలు ఆలోచన చేయాలన్నారు.మార్చి నెల లోనే ఈ సమస్య ఉంటే ఏప్రిల్, మే లో ఎంత నీటి ఎద్దడి ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు.ఒక్క నీటి సమస్యే కాదు.. కరెంట్ సమస్య కూడా రాష్ట్రంలో నడుస్తుందని రానున్న రోజుల్లో ఇది తీవ్రం అవుతుంద న్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి కి వచ్చి 4 నెలలు అవుతున్నా ఇంతవరకు రైతులకు రైతు బంధు పడలేదని విమర్శించారు.రైతులకు ఎకరానికి నష్టం కింద రూ.30 వేలు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఖమ్మం నగర ప్రజలు ఎన్నో కుటుంబాలు మిషన్ భగీరథ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని కేవలం సగం టీఎంసీ మాత్రమే ఉందని,నీళ్ళు కేవలం వారం రోజులు మాత్రమే వస్తాయని,ఆ తర్వాత జిల్లా ప్రజల పరిస్థితి ఏంటనీ ముందు చూపు లేకపోతే ఇలానే ఉంటుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రేపటి నుండి బీఆర్ఎస్ అభ్యర్థి నామనాగేశ్వర రావు ప్రచారం నిర్వహిస్తారని నామా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రైతు బిడ్డగా రైతుల కష్టాలు దగ్గరగా చూసిన వ్యక్తిగా ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్న సమస్యలను చూసి చాలా బాధపడ్డానన్నారు.జిల్లా ప్రజలకు, రైతు బిడ్డగా సాయం చేద్దామని రాజకీయాల్లోకి వచ్చానని,రైతులు ఇప్పుడు తల పట్టుకుంటున్నారని మేము అసలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నాం అని బాధపడుతున్నారన్నారు.కనీసం మీరైన వచ్చారు చూడటానికి అని రైతులు వాపోయినట్లు తెలిపారు.ఒక్క తడి నీళ్ళు వదిలి ఉంటే పంట చేతికి వచ్చేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధను చూస్తే కళ్ళలో నీళ్ళు తిరిగాయన్నారు.మా ప్రభుత్వం సమయంలో వరి అన్నం తినాలి అంటే పండగ. పండగ రావాలని అనుకునేవాళ్లం కానీ, కేసిఆర్ హయాంలో బియ్యం ఎగుమతుల్లో నెంబర్ వన్ స్థానంలో నిలిచామన్నారు.నాలుగు నెలల్లో రాష్ట్రంలో ఎన్ని కష్టాలు వచ్చాయో రాష్ట్ర ప్రజలకు తెలుసునని,నీళ్ళు లేక రాష్ట్ర ప్రజలు నిత్యం బోర్లు వేస్తున్నారన్నారు.మేము రెండు సార్లు హెలికాప్టర్ లో వస్తే నీళ్ళు, పచ్చని పొలాలు కనిపించేవి ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకు వచ్చామో, రైతుల పక్షాన అలానే నిలుస్తామని పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యులు, ఎంపీ గాయత్రీ రవి మాట్లాడుతూ,పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లిలో ఎండిపోయిన పంట పొలాలను ఇవ్వాళ పరిశీలించామని,నామా నాగేశ్వరరావు పార్లమెంట్ లో, రాజకీయాల్లో అనుభవశాలి అని ఆయన లోక్ సభ పక్ష నేత, లోక్ సభ లో తెలంగాణ బిల్లుకు మొదట ఓట్ చేసిన వ్యక్తి ఆయన.మళ్లీ ఎంపీ గా పోటీ చేస్తున్నారని ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రికేసిఆర్ చెరువులు, కాలువలు నింపి, ఈ 10 ఏళ్లలో ఏ నాడూ కరువు రాకుండా చూశారన్నారు.నామా నాగేశ్వరరావును గెలిపించడం ద్వారా కేసిఆర్ సంతోషిస్తారన్నారు.కేశవరావు పార్టీలో రెండవ స్థానంలో ఉండి కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్ళడం సమంజసం కాదన్నారు.కే.కే ను కేసిఆర్ , పార్టీ బ్రహ్మాండంగా చూసుకున్నారనీ , ఒక సంవత్సరం క్రితం వెళ్ళిన బాగుండేదని,ఆయనకు అనేక అవకాశాలు ఇచ్చిన పార్టీ కష్టకాలం లో ఉన్నపుడు వెళ్ళడం బాధాకరమన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14, 15 సీట్లు గెలుపొందడం ఖాయం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధు,మేయర్ పునుకోల్లు నీరజ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల్లో వివాదం

- చంద్రాయపాలెం అటవీ భూముల ఆక్రమణకు గిరిజనుల యత్నం
- బుగ్గపాడు గిరిజనులను అడ్డుకున్న చంద్రాయపాలెం గిరిజనులు
- ఇరువర్గాలు పై పోలీసులు దాడులు, - పోడు భూముల వివాదం పై జిల్లా సిపి ఆరా.
- ఓ వర్గానికి కొమ్ము కాస్తున్నారని టౌన్ సిఐ కిరణ్ పై దాడి చేసిన గిరిజనులు.
- గిరిజనులపై పోలీస్ ల మెరుపు దాడులు
- గిరిజన మహిళలకు గాయాలు, - పోలీసుల అదుపులో గిరిజనులు
- కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు
- విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారుల పై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**





రెండు గ్రామాల గిరిజనుల మధ్య పోడు భూముల విషయంలో వివాదం రగులుకుంది.రెండు వర్గాలు ఘర్షణ దిగాయి.పరిస్థితి చెయ్యి దాటుతున్న తరుణంలో అదుపులోకి తెచ్చే ప్రయత్నంతో ఓ గిరిజన యువకుడుని మందలించి సి.ఐ కిరణ్ కుమార్ ఫోన్ లాక్కోవటంతో ,ఒకే వర్గానికి కొమ్ము కాస్తున్నారని,ఆగ్రహంతో ఊగి పోయిన బుగ్గపాడు గిరిజనులు ,సి.ఐని చుట్టుముట్టి దాడికి పాల్పడ్డారు.ఓ సమయంలో గిరిజనుల నుండి తప్పించుకుని వెళ్ళుతున్న సిఐ కిరణ్ ను వెంబడించి మరి దాడిచేశారు.పరిస్థితి అదుపు తప్పటంతో పోలీసు బలగాల బుగ్గపాడు గ్రామంలోకి ప్రవేశించి, గిరిజనుల పై లాఠీ ఛార్జ చేశారు.పోలీస్ బలగాల మెరుపు దాడి చేసి, 20 మంది గిరిజనులను అదుపులోకి తీసుకున్నారు.ఒక్కసారిగా పోలీస్ బలగాలు మెరుపు దాడులకు దిగటంతో గిరిజనులు ప్రతిగటించటంతో పోలీసులకు, గిరిజనులకు మధ్య పెనుగులాట జరిగింది.ఈ క్రమంలో పోలీసులు లాఠీ చార్జ చేయటంతో కొందరి గిరిజనులకు తీవ్రగాయాలయ్యాయి. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన

**-బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



చారిత్రక ప్రశస్తి చెందిన గుంటు మల్లేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ తో కలిసి ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు.వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వారిని సత్కరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మారుతినేని ధర్మారావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఖమ్మం నియోజవర్గ ప్రబారి శ్రీకాంత్ , రాష్ట్ర నాయకులు తక్కలపల్లి నరేందర్, అల్లిక అంజయ్య , నున్న రవి శ్యామ్ రాథోడ్, గంటెల విద్యాసాగర్, చావ కిరణ్, రవీందర్, ఏపూరి నాగేశ్వర్, ససనాల సాయిరాం, కోనేటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన

**ఖమ్మం సూర్య బ్యూరో :**







ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 12వ డివిజన్ వివేకానంద నగర్ లో ధరణీ గ్రాండ్ హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. 60వ డివిజన్ రామన్నపేటలో జరిగిన గుడవర్తి వీరయ్య దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లిలో కోడె ప్రవీణ్ కుమార్తె అన్నప్రాసన వేడుకలో, గుదిమళ్ళలో జరిగిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు. అదేవిధంగా నేలకొండపల్లి మండలంలోని నేలకొండపల్లి, మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రజాపాలనలో ప్రజాభిమానం చూరగొన్న కాంగ్రెస్

## – వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

ఖమ్మం (సూర్య బ్యూరో):

వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మధుయాస్కి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని వారికి కూడా



త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు . తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసే ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలందించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మల్రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు గారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు , మధు యాస్కి గౌడ్ సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదాశివుడు, బుడ్డ సత్యనారాయణ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, మంజుల తదితర నాయకులు హాజరయ్యారు.

# సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి

## – మంత్రులు, భట్టి, విక్రమార్క, పొంగులేటి, తుమ్మల, రేణుక, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ ల కృషి తోనే సాధ్యం

## -ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు, -యాసా శ్రీ కాంత్ :




కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (31) :

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, భట్టీ, తుమ్మల, పొంగులేటి, పార్లమెంట్ సభ్యురాలు రేణుకచౌదరి ,అదేశాను సారంగా , వారి చొరవతో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో నియోజక వర్గ రూపు రేఖలను మార్చి నియోజక అభివృద్ధే లక్ష్యంగా పని చేసి ప్రజా సమస్యలపై అను నిత్యము, నా భర్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సహాయ సహకారాలతో, నియోజక వర్గం లో ప్రతీ ఒక్కరికీ ,న్యాయం జరిగే విధముగా కృషి చేసి, ఇచ్చిన మాట తప్పకుండా నా వంతు కృషి చేస్తానని, ఆమె అన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీల్ని, అమలు చేసి, ప్రజలకు ఆ గ్యారంటీలను కానుకగా అందజేస్తున్నామని, అందుకే మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని,ఆరు గ్యారెంటీల్ని తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా అమలు చేసి ప్రతీ ఒక్కరికీ ఈ ఆరు గ్యారంటీ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరుగుతుందని , ప్రతీ ఒక్కరికీ నేను ఉన్నాను, అంటూ, ఆమె వారికి భరోసా కల్పిస్తూ, ఇప్పటికే నియోజక వర్గం లో, ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నారని ,ఒక మహిళ శాసన సభ్యురాలు గా ఆమె అందరి మనస్సులు గెలుసుకొని, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సలహాలు సూచనలు మేరకు ఆమె ప్రయాణం సాగుతుందని అన్నారు.ఎమ్మెల్యే గా ఎన్నికై సుమారుగా 4 నెలలు జరగక ముందే, ఇప్పటికే ,నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రజలకు అందాయని ప్రజలు అంటున్నారు.ఈ 5 సంవత్సరాలలో ,ప్రతి పేద వానికి, పక్కా ఇందిరమ్మ గృహాలు నిర్మించి, వారి కోరికలు నెరవేర్చే విధముగా, కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఇప్పటికే కోట్ల రూపాయల వ్యయంతో ,గత ప్రభుత్వ హయాంలో జరగని పనులు , ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో జరుగుతున్నాయని, అందుకు నిదర్శనం, గ్రామాల్లో సీ సీ రోడ్లు కానీ , మరి ఏ ఇతర కార్యమాలు కూడా ఈ ప్రజా ప్రభుత్వ హయాంలో జరుగుతున్నాయని, సత్తుపల్లి నియోజక వర్గ ప్రజలకు గుర్తు చేశారు. అందులో భాగంగా ఇందిరమ్మ గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు , ఇసుక ఉచితంగా ఇస్తున్న ఘనత కేవలం ప్రజా పాలన ప్రభుత్వానికి దక్కుతుందని, ఆమె తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏది ఏమైనా నా భర్త డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సలహాలు సూచనలే ,నన్ను ,ఈ స్థాయిలో ఉంచాయని ,ఆమె అన్నారు.

# క్రీస్తు సంఘంలో ఈస్టర్ వేడుకలు



సత్తుపల్లి టౌన్, మార్చి 31, సూర్య న్యూస్

ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ నగర్ క్రీస్తు సంఘ ప్రార్ధన మందిరంలో కేక్ కట్ చేసి పేదలకు నూతన వస్త్రాలు అందజేశారు. ప్రార్థన మందిరంలో సంఘ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. .సువార్తికులు ఎన్ సి సి జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్. కార్యక్రమంలో నల్లగట్ల భాస్కర్ రావు, తడికమళ్ళ ప్రకాష్ రావు ,అనిల్ కుమార్, కొత్తపల్లి ప్రభాకర్, ఇనపనూరి నాగేశ్వరావు, నూతక్కి నవ కుమార్, కంచర్ల శ్రీను, కొలుకునూరి బాలస్వామి, గౌడల్లి వెంకటేశ్వరరావు, అలవాల లక్ష్మి పాల్గొన్నారు.

# రఘునాధపాలెం పిఎస్ దుస్సా వెంకటేశ్వర్లుకు పదవి విరమణ సన్మానం

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్





మార్చి 31 రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ దుస్సా వెంకటేశ్వర్లు ఏఎస్ఐ-733 40 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకుని ఈ రోజు పదవి విరమణ చేయుచున్న సందర్భంగా ఖమ్మం టౌన్ డివిజన్ ఏసీపి ఎస్ వి. రమణ మూర్తి, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సిఐ శ్రీహరి, ఎస్ఐ సురేష్ మరియు తోటి సిబ్బంది అందరూ కలిసి ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమమును నిర్వహించి పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అంతా మంచే జరగాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు పలకనైనది.

# పాయపూర్ చెరువుకు పాస్ బుక్లు కథనానికి స్పందన

## -పాయపూరు పెద్ద చెరువు ఆక్రమణలపై అధికారుల సర్వే

సూర్య ఏపెక్ట్



కల్లూరు మార్చి31(సూర్య న్యూస్)

కల్లూరు మండలంలోని పాయపూర్ పెద్ద చెరువు లో 51.7 ఎకరాల ముంపు భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి ,పాస్ పుస్తకాల తీసుకొని ధరణిలో నమోదు అయిన విషయాన్ని"పాయపూర్ చెరువుకు పాసు బుక్లు" అనే కథనంతో నేటి దినపత్రిక సూర్య వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ పాయ పూర్ పెద్ద చెరువు ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించడంతో అధికారులు హుటాహుటిన శనివారం సాయంత్రం పాయపుర్ పెద్ద చెరువు ముంపు భూములకు సంబంధించి సర్వే చేపట్టారు. జల వనరుల శాఖ డి ఈ రత్నాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్టాలిన్, సర్వేయర్ అశోక్ లతో పాటు సిబ్బంది సర్వే నిర్వహించి చెరువు హద్దులు నిర్ణయించారు.మళ్లీ మరొకసారి జాయింట్ సర్వే నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు.

ప్రాథమిక సర్వే కు సంబంధించి వివరాలను జిల్లా కలెక్టర్ కు పంపనున్నారు. అక్రమ పాస్ పుస్తకాలు పొంది ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు తో పాటు,వివిధ బ్యాంకుల్లో వ్యవసాయరుణాలు పొందిన విషయంపై జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది. అధికారులు సర్వే నివేదిక ఎలా ఉంటుందో అని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.







# సూర్య భగవానుడి ఉగ్రరూపం

## -మండలంలో మండుతున్న ఎండలు
## - బయటికి వచ్చేందుకు జంకుతున్న జనం
## - జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



సూర్య భగవానుడు పగపట్టినట్టు భానుడు కన్నెర్ర చేసి నిప్పుల వర్షం కురిపి స్తున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరగడంతో రోజువారి ప్రజా జీవితం స్తంభించి ప్రజలు, మూగజీవాలు అల్లాడుతున్నాయి. పెనుబల్లి మండలంలో గత మూడు రోజులుగా ఎండలు మండుతు న్నాయి. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ఉగ్ర రూపం దాల్చి నిప్పుల కొలిమిని తలపిస్తున్నాడు. మండల కేంద్రంలోని వియం బంజర్ సెంటర్ నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో కర్ఫ్యూ ని తలపిస్తుంది. ఉదయం 8 గం నుండి ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల దాటితే బయటికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విపరీతమైన ఎండలతో ప్రజలు అల్లాడుతున్నారు. అధిక ఎండలతో పాటు వేడిగాలులు తోడవడంతో జనం బయటికి రావడానికి జంకుతున్నారు. గత రెండు రోజుల నుండి 37కి నుండి 39 డిగ్రీల వరకు ఎండలు నమోదు అవ్వడంతో రాబోవు నాలుగు రోజుల్లో 40 డిగ్రీల దాటి అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నెలలోనే ఉష్ణోగ్ర తలు అధికంగా నమోదు అవుతుంటే ఏప్రిల్ మే నెలలో ఉష్ణోగ్రతల పరిస్థితిని తలుచుకొని జనం ఆందో ళన చెందుతు న్నారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రతలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండల వేడిమికి ప్రజలు శీతల పానీయల వైపు మొగ్గు చూపుతున్నారు. కొబ్బరి బొండాలు, నిమ్మరసాలు, పండ్ల రసాలు తీసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఎండలు అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసర పరిస్థితిలో తప్ప బయట తిరగబద్దని బయటికి వెళ్ళేటప్పుడు ఎండ వేడిమి తాకకుండా గొడుగులు వంటి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్తలు పాటించాలని డిహైడ్రేషన్కు గురికాకుండా తరచుగా ద్రవపదార్థాలు తీసుకుని ఉపశమనం పొందాలని వడదెబ్బకు లోనైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్య అధికారులు సూచించారు.



# క్రైస్తవలయాల్లో ఘనంగా ఈస్టర్ వేడుకలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలో ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. ఏసుక్రీస్తు శిలువ వేయ బడి తన శరీరం నుండి ఆత్మ వదిలి మరణించిన మూడవరోజు తన సమాధి నుండి పునరు త్తనాన్ని ఈస్టర్ పండగగా క్రైస్తవ సోదరులు జరుపుకుంటారు. మండలంలోని వివిధ క్రైస్తవాలయాలకు క్రైస్తవ భక్తులు అర్ధరాత్రి నుండి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. ఆయా చర్చల్లో చర్చి ఫాదరలు క్రైస్తవ గీతాలు ఆలపిం స్తుతి స్తోత్రాలు, వాక్యాలు బోధించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని పెనుబల్లి, వియ్యం బంజర గ్రామాల్లోని సీఎస్ఐ, ఆర్సిఎం, గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవ సోదరులు కొవ్వొత్తులతో ఏసుప్రభుని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ప్రతిభా విద్యార్థుల ప్రభంజనం

కల్లూరు మార్చి31(సూర్య న్యూస్)





ఆదివారం ప్రకటించిన జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సంబంధించిన విద్యార్థు లు బానోతు సుశాంత్ నాయక్ (తండ్రి కృష్ణ ,వాచ్య నాయక్ తండా), భూక్య చరిష్మిక (తండ్రి సురేష్ పాయపూర్) కల్లూరు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జవహర్ నవోదయ ఆరవ తరగతిలో ప్రవేశానికిఅర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం లక్కినేని రఘు, లక్కినేని ప్రసా ద్ అధ్యాపక బృందం సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# నూతన వరవడికి నాంది పలికిన విశ్వశాంతి విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, మార్చి 31, సూర్య న్యూస్





శాస్త్రీయ వాస్తవాలు - నిరూపణ కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్వశాంతి విద్యాలయం లో 62 మంది విద్యార్థులు 62 విషయాలపై సైంటిఫిక్ వివరణతో వీడియోలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధిపతి లక్కినేని ప్రసాద్ మాట్లాడుతూ విశ్వశాంతి విద్యార్థులు చేసిన సైన్స్ విశ్లేషణ ఒక నూతన వరవడికి నాంది పలుకుతుందని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెటాలియన్ కమాండెంట్ పి.వెంకట రాములు మాట్లాడుతూ విజ్ఞాన విషయాలతో పాటు మాతృభాషలో నైపుణ్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు శ్రీనివాస్ ,బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ,అంబేద్కర్ లు సంస్థ తరఫున ప్రశంసా పత్రాన్ని యాజమాన్యానికి అందజే శారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి వ్యక్తిగత ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శేషు కుమార్, మధుసూదన్ రాజు, పాఠశాల కరస్పాం డెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ఆదివాసీ భవన నిర్మాణంపూర్తి చేసిచూపిస్తాం - జేఏసీ



**-మండలంలోని పెసా కమిటీలను పటిష్టం చేస్తాం**

అశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్)- అశ్వాపురంలో ఆదివాసీ జాక్ పిలుపుమేరకు ఆదివారం ఆదివాసీ భవన్ వేదికగా ఆదివాసీ జె.ఏ.సి అధ్యక్షులు కుంజా.రామారావు ఆధ్వర్యంలో మండలస్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఆదివాసీ సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ ఉద్యోగ సంఘులవారు, యువత అందరు కలిసి మాట్లాడుతూ ఆదివాసీ భవన నిర్మాణంపై చర్చించి త్వరలోనే నిర్మాణం చేపట్టాలని ఆదివాసీ చట్టాలకు భద్రత చేపట్టాలని జాతి మనుగడను అభివృద్ధి , సంస్కృతి సంప్రదాయాలకు అశ్వాపురం ఆదివాసీ జాక్ కమిటీ జిల్లాలోని ఆడివాసులకు ఆదర్శప్రాయం కావాలని ఆ మార్గానికి యువత ముందుకు వచ్చేలా ప్రతి గ్రామానికి గ్రామకమిటీలను త్వరలోనే నిర్మించాలని యువతకు ఆదివాసీ చట్టాలు , పెసా సిదాంతాలు విది విధానాలను తెలిపేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో జాక్ అధ్యక్షులు కుంజా.రామారావు, మాజీ అధ్యక్షులు పోడియం. అనిల్, తుడుండెబ్బ జిల్లా నాయకులు తంగేళ్ల.భద్రయ్య,ఆదివాసీ సీనియర్ నాయకులు బొడిక. వెంకటేశ్వర్లు, కుంజ. రామరావు, బట్టా.సత్యనారాయణ, బీజేపీ పినపాక నియోజకవర్గ ఎం.యల్.ఏ అభ్యర్థి పోడియం.బాలరాజు, మాజీ ఎం.యల్.ఏ కుంజ భిక్షం కుమారుడు కుంజ. అనిల్ ఆదివాసీ యువత తోకల. చంద్రశేఖర్,సపక.నరేష్ కల్లూరి.నరసింహారావు,కోరేం.రామారావు తెల్లం.శ్రీను, ఇర్ప.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ . తిరుపతిరావు సేవలు అమోఘం.



**-బి అయోధ్య ( సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)**

మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ )-డాక్టర్ తిరుపతిరావు చనిపోయిన ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు డాక్టర్ తిరుపతిరావు సంతాప సభను కిన్నెర కల్యాణ మండపంలో నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో బి అయోధ్య మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో డాక్టర్గా విశిష్ట సేవలు అందించారని ,పేదవారికి వైద్యం అందించే వారిని, రాత్రి వేళలో అప్పట్లో ప్రజలకు వైద్యం అందించే వారిని, ప్రజలకు అందుబాటులో ఉండేవారని, చిన్న వయసులో వారు మరణించడం దురదృష్టకరమని ,వారు ఎక్కడున్నా వారి ఆత్మ శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని వారికి అండగా మేము ఉంటామని వారు భరోసా కల్పించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, , సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఆర్ లక్ష్మీనారాయణ ,సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందేకుటుంబరావు, జక్కుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలి

**-బ్రిలియంట్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)-విద్యార్థులు కష్టపడి, క్రమశిక్షణతో చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఉన్నారన్నారు. విద్యాసంస్థ విభిన్న పోటీపరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ విజయాలు సాధిస్తుందన్నారు. తొలుత ఇటీవల రాష్ట్ర, జిల్లాస్థాయి ఒలంపియాడ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష ,చెకుముఖి పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యేచే సత్కారం నిర్వహించ్చారు. వార్షికోత్సవంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, నెహ్రూ కప్ ఫౌండర్ వెంకట బాలయోగి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై కాలనీవాసులు ఎమ్మెల్యే కువినతి

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):- భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీలో ఉన్నటువంటి స్థానిక సమస్యలపై కాలనీ వాస్తవ్యులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కు ఆదివారం వినతిపత్రం సమర్పించారు.అనంతరం, పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి త్వరలో కాలనీ పర్యటనకు వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తారని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాలనీ వాస్తవ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. అయినాల రామకృష్ణ. కాలనీ వాస్తవ్యులు లక్ష్మణ్ రెడ్డి. కరీం. మహిళలు పాల్గొన్నారు.



# ఘనంగా ఈస్టర్ వేడుకలు







టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-మండలంలోని సులానగర్ గ్రామంలో ని ఆర్ సి ఎం చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు కనుల పండువగా జరిగాయి. గుడ్ ఫ్రైడే రోజు శిలువపై అవుసులు బాసిన యేసు ప్రభువు మూడో రోజున సమాధి నుంచి భక్తులకు దర్శనమిస్తాడు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసు పునరుత్థానమును గుర్తుచేసుకుంటూ పాటలు పాడారు. ఈస్టర్ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావటం వల్ల చర్చి ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. చర్చిలో ఫాదర్ తుంపాటి అగస్టీన్ భక్తులకు దైవ సందేశం అందించారు. అనంతరం కేక్ కట్ చేసి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో గురువు పాత్ర కీలకం జడ్పీటీసీ కామరెడ్డి శ్రీలత

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాజాభివృద్ధిలో గురువులదే కీలక ఎపాత్ర అని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ జెడ్ పిఎస్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు కోండ్రు వెంకటేశ్వర్లు పదవీవిరమణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగిన వృత్తి అని,ఉపాధ్యాయుడు ఎన్ని కష్టాలొచ్చినా వృత్తిలో మాత్రం తన ప్రతిభను పదిమందికి పంచి ఉన్నతంగా తీర్చిదిద్దుతారన్నారు. హెచ్ఎంగా వెంకటేశ్వర్లు అందించిన సేవలు మరువలేనివని, పదవీవిరమణ పొందిన తర్వాత కూడా సమాజ సేవకు ఆయన కృషిచేయాలన్నారు. అనంతరం కోండ్రు వెంకటేశ్వర్లు దంపతులకు శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేడగం లక్ష్మినారాయణరెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, గంగుల చంద్రశేఖర్రెడ్డి, మూల వెంకటరెడ్డి, బాలనారాయణరెడ్డి, నేస్తం ట్రస్టు చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి సభ్యులు సంకా సురేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కఓసి నుంచి ఇల్లందు సిహెచ్ పికి బొగ్గు తీసుకెళ్లే టెండర్ తక్షణమే రద్దు చేయాలి



## ఓనర్ల అసోసియేషన్ కి డ్రైవర్ల యూనియన్ల సంపూర్ణ మద్దతు

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కేఓసి నుంచి ఇల్లందు సిహెచ్ పికి బొగ్గు తీసుకెళ్లే టెండర్ తక్షణమే రద్దు చేయాలనీ, సింగరేణి సంస్థలు గ్లోబల్ టెండర్లతో బొగ్గు రవాణా చేస్తుండడంతో లారీ యజమానులకు, డ్రైవర్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని టిప్పర్ లారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కలమెల్ల నరసింహారావు, డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు రాసుద్దీన్, పాయం వెంకన్నలు తెలిపారు. టేకులపల్లి లో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానంగా కేవైసీ నుంచి ఇల్లందు కు బొగ్గు రవాణా టెండర్లు ఒకే కాంట్రాక్టర్ తగ్గించుకుంటూ వేస్తున్నారని తెలిపారు. తాజాగా శ్రీదేవి ట్రాన్స్పోర్ట్ దక్కించుకున్న టెండర్ను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత టెండర్ కు టన్నుకు రూ.160 లు ఉంటే తాజాగా దానికంటే టన్నుకు రూ.18 లు తగ్గించి టెండర్ వేయడం దారుణం అన్నారు. సింగరేణి టెండర్ షెడ్యూల్లో రూ.190 లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న కేవలం తన లాభాపేక్ష కోసం టెండర్ వేశారని విమర్శించారు. దీనివలన ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మంది కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అధికారులు సమాన పనికి, సమాన వేతనం చెల్లించే విధంగా టెండర్ విధానం రూపొందించాలని సూచించారు. తక్కువ రేటు టెండర్ల వల్ల లారీ యజమానులు గిట్టుబాటు కాక కార్మికులకు వేతనాలు పెంచలేక పోతున్నారని దీనివలన డ్రైవర్లు క్లీనర్లు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారన్నారు. లారీ యజమానులు తమ న్యాయమైన పోరాటం కొనసాగించాలని శాంతియుతంగా సాగించే పోరాటానికి తమ మద్దతు ఇస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారని వారన్నారు. గ్లోబల్ టెండర్లు పేరుతో కార్పోరేట్ కాంట్రాక్టర్లు వ్యవహరిస్తే ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. సింగరేణి ఉన్నతాధికారులు కూడా తమ న్యాయమైన పోరాటాన్ని గమనించి లారీలకు గిట్టుబాటు వచ్చేలా టెండర్ విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. యూనియన్లను సంప్రదించకుండా టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు లారీలు తీసుకొస్తే తమ యూనియన్లో నుంచి డ్రైవర్లను పంపేది లేదని కార్మిక యూనియన్ నేతలు స్పష్టం చేశారు. తమ సంపూర్ణ మద్దతు స్థానిక లారీ యూనియన్ యజమానులకు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాడీ బల్ల యూనియన్ సెక్రటరీ మౌలానా టిప్పర్ లారీ యూనియన్ నాయకులు వెంకట్ చిట్టిబాబు రామారావు లక్కినేని శ్యామ్ సురేష్ వెంకటేశ్వర్లు డ్రైవర్ల యూనియన్ నాయకులు మారుతీ రావు నరేష్ మదర్ శ్రీను బాలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఈస్టర్ వేడుకలు

- ఏసుక్రీస్తు పునర్జన్మ జ్ఞాపకార్థమే ఈస్టర్ పండుగ
- రెవరెండ్ ఫాదర్ కిన్నెర రమేష్







చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఈస్టర్ ఆదివారం పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఆరోగ్యమాత దేవాలయం (చర్చి) లో రెవరెండ్ ఫాదర్ కిన్నెర రమేష్ ఆధ్వర్యంలో ఈస్టర్ ఆదివారం పండుగను పునస్కరించుకొని శనివారం జాగారం రాత్రి నిర్వహించి ఆదివారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే బూరుగూడెం, మద్దుకూరు, అయ్యన్నపాలెం, మంగయ్య బంజర, గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సీపట్నం రెవరెండ్ ఫాదర్ పాలే జెస్టీన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈస్టర్ విశిష్టత గురించి రెవరెండ్ కిన్నెర రమేష్ మాట్లాడుతూ.ఈస్టర్ ఆదివారం గుడ్ ఫ్రైడే తర్వాత వచ్చే ఆదివారం. ఈ రోజున యేసు పునరుత్థానమయ్యాడని నమ్ముతారు. పాత జీవితం ముగిసిన తర్వాత కొత్త జీవితం యొక్క ప్రారంభాన్ని సూచిస్తుందని. గుడ్ ఫ్రైడే రోజున యూదులు జీసస్ను శిలువ వేసినట్లు నమ్ముతారు. ఆయన మరణించిన మూడు రోజుల తరువాత, అంటే ఆదివారం అతను మరణం నుండి మెల్కొన్నడాని. మరణాన్ని జయించి యేసు తిరిగి వచ్చాడని. అందుకే ఆదివారం నాడు ఈస్టర్ గా పాటిస్తారన్నారు. ఒకరి జీవితాన్ని ప్రజల సేవకు అంకితం చేయడం, సత్య మార్గంలో ముందుకు సాగడం ఈస్టర్ ఆదివారం ప్రధాన సందేశమని. యేసు పునరుత్థాన దినాన్ని ఇలా నిర్వహించుకుంటారన్నారు. ఈస్టర్ ఆదివారం ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈస్టర్ అంటే గుడ్ ఫ్రై డే తర్వాత వచ్చే ఆదివారం రోజును ఈస్టర్ అని పిలుస్తారు. యేసుక్రీస్తు పునరుత్థానం లేదా పునర్జన్మ జ్ఞాపకార్థం ఈ ప్రత్యేక రోజుకు పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు, క్రైస్తవ సోదరీ, సోదరీమణులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బోడును మండలంగా ప్రకటించాలి

- పూర్వ విద్యార్థుల డిమాండ్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి నుంచి బోడును వేరుగా చేసి మండలంగా ప్రకటించాలని బోడు ఉన్నత పాఠశాలలో చదివిన పదో తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు డిమాండ్ చేశారు. మొదటి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఏటా మార్చి నెలలో ఒక రోజు అందరూ కలసి ఆనందంగా గడుపుతారు. అందులో భాగంగా వారు జిల్లాకు సమీపంలోని పాములేరులో పూర్వ విద్యార్థులు కలిసి ఒక రోజు సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చిరకాల వాంఛ బోడు మండలమని దానిని ఏర్పాటు చేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం గుర్తించి కొత్త మండలంగా ప్రకటించాలని కోరారు. ఏటా తామంతా ఎక్కడ ఉన్న అందరం కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. అప్పటి విద్యార్థులు పోతుగంటి వీరభద్రం, పూనెం నాగేశ్వర్ రావు, ఈసం రామస్వామి, దొమ్మాటి నరేంద్రాచారి, మురికి సర్వేశ్, బానోత్ గోవింద్ లు పాల్గొనగా, కొంత మంది విద్యార్థులు అనేక కారణాలతో రాలేక పోయారని తెలిపారు. ఇలా కలవడమే కాకుండా వారు తమ పూర్వ ఉపాధ్యాయులను కూడా పిలిచి తమ ఆనందాన్ని పంచుకోవడం విశేషం.

# భారత్ విద్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ శివలింగాపురం గ్రామంలో భారత్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 28 వ వార్షికోత్సవ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. భారత్ విద్యానికేతన్ యాజమాన్యం పాయంకి, ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమన్ని ప్రారంభించారు.స్కూల్ విద్యార్థులకు బహుమతులను అందించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానల్లో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యమని విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు .ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భారత్ విద్యానికేతన్ యాజమాన్యనికి విద్యార్థులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ తర్వాత ప్రజాసేవ చేయాలి

-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )-ప్రభుత్వ ఉద్యోగులు తమవిధుల్లో పదవి విరమణ అనంతరం ప్రజాసేవలో పాల్గొనాలని డి సి ఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బూర్గంపాడు మండలం పరిధిలోని మొరంపల్లి బంజర లోని జెడ్పిటి హెచ్ఎస్ పాఠశాలలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న లికొండ్రు వెంకటేశ్వర్లు (కెవి ) పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన సన్మాన మహోత్సవంలో కొత్వాల పాల్గొని ఆయనకు శాలువా, బొకే లతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కెవి తన ఉపాధ్యా వృత్తిలో అనేక మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఆయన విద్యార్థులకు విద్యా బోధనతో పాటు సామాజిక సేవ చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సీనియర్ పాత్రికేయులు గుమ్మడివెల్లి నర్సింహారావు, కొండ్రు శ్రీనివాస్, పాత పాల్వంచ చారి, గండు భరత్, వంగా రామ్మోహనరావు, కొత్తపల్లి సోమయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, దాసరి యాకయ్యలి, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి చరిత్రలోనే రికార్డు స్థాయిలో బొగ్గు రవాణాను చేసిన కొత్తగూడెం ఏరియా



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–కొత్తగూడెం ఏరియాలో ఒక్క రోజుకు గాను 69,719 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేయడం జరిగింది. ఇందులో రైలు మార్గం ద్వారా 15 రేకుల బొగ్గు రవాణాను చేయడం జరిగింది. 12 రేకులు జే.వి.ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేయగా, మిగిలిన మూడు రేకులు ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేయడం జరిగింది. తద్వారా గత ఏడాది జనవరి 20 తేదీన నెలకొల్పిన రికార్డ్, 60,901 టన్నుల బొగ్గు రవాణాను 13 రేకుల ద్వారా చేసి సృష్టించిన రికార్డును కూడా సింగరేణి మొత్తం ఏరియాలలో ఏ ఏరియా కూడా ఈ రికార్డును సాధించలేక పోయింది, మరలా కొత్తగూడెం ఏరియానే ఈ రికార్డును అధిగమించి తాను సృష్టించిన రికార్డును తానే అధిగమించి మరొక్క సరికొత్త రికార్డు చరిత్ర సృష్టించడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రికార్డును నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు , యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు .ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి ,రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని కోరారు

## కార్పొరేషన్ చైర్మన్ ముువ్వా ను సన్మానించిన చిన్నశెట్టియుగంధర్, పగడాల రాంబాబు బృందం..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–తెలంగాణ రాష్ట్ర విద్యా మౌళిక సదుపాయల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ముువ్వా విజయబాబు ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు మిత్ర బృందం తో ఆదివారం సత్తుపల్లి లోని ఆయన విశ్రాంతి భవనంలో కలిశారు ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శాలువాలుతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ ముువ్వ విజయ్ బాబు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని కోరేరు పార్టీలో కష్టపడి పనిచేసే వారి కి పార్టీలో మనుగడ, భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో శివాలయం కమిటీ చైర్మన్ పానకాల సత్యనారాయణ,పట్టణ నాయకుడు రొయ్యల కుమార్, చెక్కిరాల మల్లేశ్వరరావు, యువనాయకులు చిన్న శెట్టి గోపి, చిన్నశెట్టి రమేష్, అప్పారావు,చిన్నశెట్టి మధు,సురేష్,అయ్యప్ప,అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ ముువ్వా విజయబాబు ను కలసిన పర్వతనేని ప్రసాద్, ముళ్ళపూడి బృందం ..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– తెలంగాణ రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ముువ్వా విజయ్ బాబును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో సత్తుపల్లి లోని ముువ్వా విశ్రాంతిభవనంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి అతి సన్నిహితుడైన ముువ్వా విజయ్ బాబు తెలంగాణ రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాలు చైర్మన్ గా నియమితులు కావడం ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సీఐ రాజు వర్మ





చర్ల ,సూర్య ( మేజర్ న్యూస్ )–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆదివారం శ్రీ గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా తమకు ఎన్ని కష్టాలు ఉన్నా ఎండాకాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్లు అభినందనీయులని,భవిష్యత్తులో వారు యూనియన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల ఎస్సై టి.వి.ఆర్ సూరి, యూనియన్ మండల అధ్యక్షుడు పామర్.బాలాజీ, మండల కార్యదర్శి ధనసరి సంపత్ ఉపాధ్యక్షుడు రాచకొండ సంజీవరావు జనరల్ సెక్రెటరీ వల్లెపోగు విజయ్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ తులసి రామ్ సతీష్ స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు దొంతు ప్రసాద్ సత్తిరాజు గురునాథం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు గారు మరియు యూనియన్ సభ్యులు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన పెద్దమ్మతల్లి దేవాలయం



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా దేవాలయంలో అమ్మవారిని భక్తులు దర్శించుకునేందుకు బారులు తీరారు .అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు .ఆదివారం ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో రావటం జరిగింది .పెద్దమ్మతల్లి తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు సమర్పించుకున్నారు .అనంతరం తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనానికి ,ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు .





## ఆస్తి పన్నుల వసూల్లో ఇల్లందు మున్సిపాలిటీ కి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం

**– వంద శాతం వసూలుకు పట్టణ ప్రజలు సహకరించండి**

**– కష్టపడి వసూలు చేసిన బిల్ కలెక్టర్లను, అధికారులను అభినందించిన చైర్మన్ దమ్మాలపాటి**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఆస్తి పన్ను వసూళ్లను 94.82 శాతం వసూలు చేసిన మున్సిపల్ సిబ్బందిని, అధికారులను మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను సిడిఎంఏ ఆదివారం నాడు విడుదల చేశారు.ఇల్లందు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే 94.82 శాతంతో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో రెండవ స్థానంలో నిలిచిందనీ వసూలు చేసిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురు అభినందించారు. అయితే ఈనెల చివరి వరకు నూరు శాతం వసూళ్లకు పట్టణ ప్రజలు సహకరించాలని చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పంపు బిల్లులను ఆన్లైన్ చేసి ప్రతినెల బిల్లులు వచ్చే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామనీ, బిల్లులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘానికిసహకరించాలనికోరారు. ం

## నవోదయ పాఠశాలకు ఎంపికైన న్యూ ఆక్సఫర్డ్ పాఠశాల విద్యార్థి..

**– అభినవ్ కార్తీక్ ను అభినందించిన పలువురు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని న్యూ ఆక్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి బొంకూరి అభినవ్ కార్తీక్ అర్హత సాధించారు. అభినవ్ కార్తీక్ నవోదయకు అర్హత సాధించడం పట్ల ఆదివారం నాడు పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యూ ఆక్సఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లిలో పాఠశాలను స్థాపించి 9 సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని, గత రెండు సంవత్సరం నుండి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులతో అన్ని పోటీ పరీక్షలకు కోచింగ్లు అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా నవోదయకు విద్యార్థి ఎంపిక కావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో అన్ని పోటీ పరీక్షలకు మా పాఠశాల విద్యార్థులు పాల్గొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారన్నారు. గ్రామంలోని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల నుండి ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ ముువ్వా ను సన్మానించిన చిన్నశెట్టియుగంధర్,పగడాలరాంబాబు బృందం..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–తెలంగాణ రాష్ట్ర విద్యా మౌళిక సదుపాయల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ముువ్వా విజయబాబు ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు మిత్ర బృందం తో ఆదివారం సత్తుపల్లి లోని ఆయన విశ్రాంతి భవనంలో కలిశారు ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి శాలువాలుతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ ముువ్వ విజయ్ బాబు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని కోరేరు పార్టీలో కష్టపడి పనిచేసే వారి కి పార్టీలో మనుగడ, భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో శివాలయం కమిటీ చైర్మన్ పానకాల సత్యనారాయణ,పట్టణ నాయకుడు రొయ్యల కుమార్, చెక్కిరాల మల్లేశ్వరరావు, యువనాయకులు చిన్న శెట్టి గోపి, చిన్నశెట్టి రమేష్, అప్పారావు,చిన్నశెట్టి మధు,సురేష్,అయ్యప్ప,అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ.. పలువురికి పరామర్శ..







దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) - మండలంలోని లోని పలు గ్రామాల్లో ఆదివారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటించారు ఈ సందర్భంగా ఆసన్నగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చీకట మురళి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం ముద్దులగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న వల్లమాల శ్రీను పరామర్శించారు చికిత్స నిమిత్తం ఆదుకుంటానని తెలిపారు, ఈ క్రమంలోనే ముద్దులగూడెం గ్రామంలోఇటీవల మృతి చెందిన సూర్య వతి కుటుంబాన్ని ఓదార్చారు, చిత్రపటానికి నివాళులర్పించారు ఈ దిశలోనే మొద్దులగూడెం గ్రామంలో జరిగిన మిద్దె ముత్తరావు వివాహం ఇటీవల జరగడంతో ఆ సమయంలో అందుబాటులో లేకపోవడంతో ఆదివారం నూతన జంటను కలసి శుభాకాంక్షలు తెలిపారు అంతేకాకుండా నాగుపల్లి గ్రామంలో ఆర్ సి ఎం చర్చిలో జరిగిన ఈస్టర్ పండగలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కు చెల్లించుకోవడానికి ఢిల్లీ బయలుదేరిన ఇబ్రహీం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని గత సంవత్సరం ఢిల్లీలోని హజరత్ నిజాముద్దీన్ దర్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్న అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం ముకు చెల్లించుకోవడానికి ఆదివారం నాడు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. అయితే తాము మొక్కుకున్న విధంగా అల్లా కరుణించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని, ప్రజల అదృష్టం మేరకు ప్రజాపాలన కొనసాగుతుందని ఇబ్రహీం అన్నారు. తన కోరికను మన్నించిన అల్లాకు ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన అన్నారు.

# శాంతి, ప్రేమ మార్గమే ఏసుప్రభు సందేశం



**- సి ఎస్ ఐ చర్చి చైర్మన్ , పాస్టర్ ఫ్రాంక్లిన్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఏసుప్రభు చూపిన శాంతి, ప్రేమ మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని సి ఎస్ ఐ చర్చి చైర్మన్, పాస్టర్ ఫ్రాంక్లిన్ అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా ఈస్టర్ ( పునరుద్దాన )పండుగలు ఘనంగా జరిగాయి. క్రైస్తవుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ గత 41 దినముల నుండి క్రైస్తవ సోదరులందరూ ఉపవాసాలు చేపట్టి ఏసు నామాన్ని ధ్యానిస్తూ గడిపారన్నారు. నేటితో ఉపవాసం ముగుస్తుందన్నారు. శాంతి, సహనం, ప్రేమతోనే జీవితంలో వచ్చే సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చున్నారు. మానవాళి ఉద్ధరణకు ఏసుప్రభు శిలువ పైన శిక్షను అనుభవించాక తిరిగి మూడవరోజు సమాధి నుండి తిరిగి లేచి శాంతి సందేశాన్ని తెలియజేశారన్నారు. దీనినే ఈస్టర్ పండుగగా మానవాళి జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆయన చేసిన త్యాగాలు, బోధించిన సందేశాలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయం అన్నారు.

# చర్ల పెట్రోల్ బంక్ లో మాయాజాలమం

**-నిర్వాహకుల ప్రోద్బలం తోటి జరుగుతున్నా**
**- సిబ్బంది మీద నెట్టేస్తున్న వైనం**

చర్ల, సూర్య( మేజర్ న్యూస్ )- పెట్రోల్ బంకులు వినియోగదారులను మోసం చేస్తున్న తీరు పలుచోట్ల బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా చర్ల మండలం కేంద్రంలోని శ్రీ సీతారామ ఆయిల్ బంక్ లో ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఒక వాహనదారుడు తన వాహనంలో పూర్తిగా పెట్రోలు అయిపోయి వాహనాన్ని తోచుకుంటూ బంకు వద్దకు వెళ్లాడు, సదర్ వ్యక్తి తనవాహంలో 300 పెట్రోల్ కొట్టమన్నాడు, ఏంటి 300 కు ఇంత తక్కువగా వచ్చిందని అనుమానం వచ్చిన ఆ వ్యక్తి బాటిల్లో



తీసి చూసుకున్నాడు 200 రూపాయల పెట్రోలు కూడా ఉండక పోవడంతో ఏంటి ఇంత తక్కువగా వచ్చింది అని సిబ్బందిని నిలదీశాడు. నిర్లక్ష్యంతో సిబ్బంది సమాధానం ఇస్తూ దురుసుగా ప్రవర్తించారు. ఇంతలో పెట్రోల్ బంక్ నిర్వాహకుడు తన ప్రమేయం లేకుండా జరిగినట్లుగా సిబ్బందిని బెదిరించసాగాడు, సదరు నిర్వాహకుడు వినియోగదారునితో సర్ది చెప్పాడు వాహనదారుడు తిరిగి వెళ్తూ స్వంత వాహనాలకు పెట్రోల్, డీసెల్ ఈ బంక్‌లో వినియోగిస్తానని, రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సిబ్బంది, నిర్వాహకులు మోసానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌లో జరుగుతున్నా మోసాలను తూనికలు, కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించి, ఇలాంటివి పునరావృతం కాకుండా మండల ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు మండల ప్రజలు కోరుతున్నారు.

# ఖమ్మం పార్లమెంట్ గడ్డపై నీలి జెండా ఎగురవేస్తాం





***బహుజన రాజ్యం బి.ఎస్పీ తోనే సాధ్యం***

***బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్***

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం గడ్డపై నీలి జెండా ఎగురవేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ధీమా వ్యక్తంచేశారు.ఆదివారం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు అధ్యక్షతన జరిగిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో పాత తరం నాయకులు ఉండడం వల్లే మూస ధోరణిలో ఓట్లు వేయటం మూలంగా బహుజన బతుకులు నేటికీ మారడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్రంలో మరలా బిజేపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చే ప్రమాదం ఉందని అదేవిధంగా ఎన్నికల తర్వాత ఓటు హోక్కు ను తొలగించే ప్రమాదం ఉందని బహుజన సమాజానికి ఇవ్వే చివరి ఎన్నికలు అయ్యే అవకాశం ఉన్నందున ప్రతీఒక్కరు గ్రామస్థాయిలోకి ఈవిషయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.భవిష్యత్తులో జరగనున్న పార్లమెంటు ఎన్నికలు బహుజనులకు,అగ్రవర్ణాలకు మధ్య పోటీగా అభివర్ణించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు జనరల్ అసెంబ్లీ స్థానాల్లో అగ్రవర్ణాల వారే గెలుపొందారన్నారు.అన్ని పార్టీలు అగ్రవర్ణాల వారికే టికెట్లు కేటాయించరాని ఒక బీఎస్పీ మాత్రమే జనరల్ స్థానాల్లో బీసీ,ఎస్సీలకు టికెట్లు కేటాయించిందని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో భర్త రాజకీయాల్లో ఉంటే భార్యకు,అన్న మంత్రిగా ఉంటే తమ్ముడికి టికెట్,తండ్రి మంత్రిగా ఉంటే తనయుడికి టికెట్ కోసం చేస్తున్న ప్రయత్నాలను బహుజన సమాజం గమనించాలన్నారు.మనం వుంటున్నది రాచరికంలో కాదని ప్రజాస్వామ్యంలో అని కులాలు,మతాలకు సమాన అవకాశాలు ఇవ్వాలని కానీ అందుకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినా ఇంకా కుటుంబ పాలన కొనసాగుతుందని ఇది కాంగ్రెస్ పార్టీకే నష్టమని జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే బీఎస్పీ తోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మంతాపురం బాలయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, జిల్లా ఇంచార్జ్ లు మేకతోట పుల్లయ్య,కర్రీ క్రిష్ణ, చెరుకుపల్లి నాగేశ్వరరావు,మిరియాల నాగరాజు, చంద్రమోహన్, అయితగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు, సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఎంపీ నామ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మా టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో పాలేరు రిజర్వాయర్ ఎప్పుడు నిండుకుండలా ఉండేదని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పాలేరు నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు పర్యటనలో భాగంగా ఎండిపోయిన పాలేరు జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ టిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాలనలో రైతులకు తాగునీరు సాగునీరు అందించామన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో తాగునీరు సాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని విమర్శించారు తెలంగాణ వ్యాప్తంగా సాగునీరు లేక పదిహేను లక్షల ఎకరాలు వరి పంట పొలాలు ఏండి పోయాయని, ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున వరి పంట నష్టం జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ నిబంధన ప్రకారం అంతకంటే ముందు జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం టోల్ ప్లాజా చెక్ పోస్ట్ దగ్గర ఎంపీ వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు. మీరు చేసిన వాగ్దానాలు దేవుడెరుగు గానీ తాగడానికి నీళ్లు లేని పరిస్థితి తీసుకొచ్చారని కనీసం ప్రజలకు తాగునీరు అయిన ఇవ్వాలని సాగునీరు తాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు వెంటనే ఖమ్మం జిల్లాలో పాటుగా తెలంగాణ ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీరు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట నష్టం జరిగిన ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ ప్రజలకు జిల్లా ప్రజలు అందరూ అన్ని విధాల అండగా ఉంటామని, మన జిల్లా మంత్రులు కూడా ఇక్కడే ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం లో అన్ని సమస్యలు కనిపించడం లేదా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్య, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి ,మండల టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా, ఎంపీటీసీలు జర్పుల బాలాజీ బానోతు మంగ్య నాయక్, సర్పంచులు కాసాని సైదులు, రాయబారపు రమేష్, చాట్ల పరశురాం, ఆర్మీ రవి ,బానోత్ ఉపేందర్, హరినాయక్, భానోత్ కిషన్ నాయక్,అర్వపల్లి ఉపేందర్, దాసరి బాలకృష్ణ, రవి, అద్దంకి ఉపేంద్ర చారి, సుమేష్ యాదవ్, సోషల్ మీడియా అధ్యక్షులు వడిత్యా బాలకృష్ణ ప్రజాప్రతినిధులు నాయకులు రైతులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వృద్దులకు అన్నదాన వితరణ





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో లయన్ డాక్టరు డి.పి. సి.రావు గారి ఆర్థిక సహకారంతో వారి అమ్మగారి 17 వ ఆబ్దికం సందర్భంగా యన్ ఎస్ పి. క్వార్టర్స్ లోని జీవన సంధ్య వృద్దుల ఆశ్రమంలో 70 మంది వృద్దులకు అన్నదాన వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు అవాపో క్రిష్ణమూర్తి, అత్తలూరి గోవర్ధన్, సోమశేఖర్, మేకా దుర్గా నాగేశ్వరరావు, వి. కోటేశ్వరరావు, అవోపా క్రిష్ణమూర్తి, వి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ ఆఫ్ మాల కామేపల్లి మండల కమిటీ




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కామేపల్లి మండలంలో యూనిటీ ఆఫ్ మాల మండల స్థాయి కమిటీని కాశీమల్ల శాంతయ్య అధ్యక్షతన ఆదివారం జాస్తిపల్లిలో ఏర్పాటైన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనక రాజు కందుల ఉపేందర్ లతోపాటు స్టీరింగ్ కమిటీ సభ్యులు గులగట్టు ఎల్లయ్య గారు చిలక బత్తినీ కనకయ్యలు యూనిటీ ఆఫ్ మాల మండల కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా ఉల్లోజు రమేష్, గౌరవ అధ్యక్షులుగా ఆమడాల ప్రసాద్ వర్కింగ్ ప్రసిడెంట్గా ఆమడాల రవి ప్రధాన కార్యదర్శిగా కాశీ మల్ల కళ్యాణ్ చక్రవర్తి ఉపాధ్యక్షులుగా దోమల కిరణ్ గుండ్ల రవి, సహాయ కార్యదర్శులుగా ఉబ్బెన నాగార్జున గంపల నాగమణి మేక ప్రతాప్, ట్రెజరీగా మాల పోగు గోపికృష్ణ లతోపాటు కార్యవర్గ సభ్యులైన కె.అనిల్ కళ్లెం పల్లి యాకుబ్ కాశి మల్ల కొండ స్వామి జి సైమాన్ దోమల రవి ఏర్పుల రమేష్ అరికట్ల గోపి దోమల నవీన్ లతోపాటు మండల కమిటీని వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడినారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేయర్ న్యూస్ :** వివిధ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవ రులను మరి యు పుష్పాలంకరణ కార్య క్రమంలో చిరంజీవి లను అక్షింతలు వేసే ఆశీర్వదించారు దీనిలో భాగంగాకామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన జాటోత్ మంగ్తా- అంజమ్మ ల కుమారుడు హరికిషన్ - అఖిల వివాహం బండిపాడు గ్రామంలో మరియు పండితాపురం గ్రామానికి చెందిన అరి పిన్ని అశోక్ - భవానీ కుమార్తెలైన లోహిత, వర్షశ్రీ ల ఓణీల అలంకరణ వేడుకలో మల్లి బాబు యాదవ్ పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు.రాబోయే రెండు రోజులలో అధికంగా ఎండలు ఎక్కువగా ఉంటున్నాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసు కోవాలని, సాధ్యమైనంత వరకు ఇండ్లలో ఉండటానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లాల్ సింగ్ గుగులోతు బాసు,, నాగరాజు గుగులోతు రాకేష్, గుగులోత్ కిషన్ జాటోత్ రామ, బాల, ఫారెస్ట్ ఆఫీసర్ అరపిన్ని వెంకటేశ్వర్లు మేకల సుగుణ రావు అల్లిక నరసయ్య , పరిమిశెట్టి సాంబయ్య, కేతబోయిన రాంబాబు మేకల మల్లికార్జునరావు, సురేష్, సాయి పాల్గొన్నారు

## శెట్టి రంగారావుకు నామ నాగేశ్వరరావు పరామర్శ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉంటున్న శెట్టి రంగారావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం రాత్రి వారింటికి వెళ్లి ఆయన్ని పరామర్శించి, భరోసా కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొద్ది సేపు మాట్లాడి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో శ్రీయుతులు తాళ్లూరి జీవన్ , మోరంపూడి ప్రసాద్, చిత్తారు సింహాద్రి యాదవ్, నల్లమల వేణు, వాకదని కోటేశ్వరరావు, మోతుకూరి కోటయ్య, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, తాళ్లూరి సోమయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు, అనంతుల నరసింహరావు తదితరులతో పాటు నామ సేవ సమితి నాయకులు రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ , శెట్టి రంగారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల లోపమే నీటి ఎద్దడికి కారణం రాష్ట్రంలో బీఆర్ఎస్





**చెరుకు బిల్లులు సక్రమంగా చెల్లించలేని నామా...**

**రైతుల గురించి మాట్లాడుతుంటే హస్యాస్పదంగా ఉంది**

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో గత బీఆర్ఎస్ అసమర్థత ప్రభుత్వం లోపమే కారణంగా నీటి ఎద్దడి ఏర్పడిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆరోపించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ పాలన లోపం కారణంగానే జిల్లా లో ప్రస్తుతం తాగు,సాగు నీటికి ఈ పరిస్థితులు దాపురించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల లో లబ్దిపొందేందుకు బీఆర్ఎస్ నాయకులు కొత్త డ్రామా ఆడుతున్నారని అన్నారు. ఎంపీ గా ఐదు ఏళ్లలో ఏనాడు కూడ రెతుల సమస్యలను పట్టించుకొని నాగేశ్వరరావు ఎన్నికలు వచ్చేసరికి రైతులు గుర్తొస్తున్నారని అన్నారు. బిల్లులు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెట్టి నామ రైతుల గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ముందు చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో తాగునీటి అధ్యక్షుడి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజా మద్దతు కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం చూసి ఓరవలేకనే అసత్య విమర్శలు చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మరో మారు బుద్ధి చెపుతారని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. టిక్కెట్లు ప్రకటించిన కూడా తమకు వద్దని పారిపోతున్నారంటే ఆ పార్టీ పరిస్థితి అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎంపీపీ వజ్జా రమ్య,నాయకులు శాఖమూరి రమేష్,వెన్నుపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య,రేగూరి హనుమంతరావు, బచ్చలకూరి నాగరాజు,మైసా శంకర్, కోడలి గోవిందరావు మారుతి కోటి,కడియాల నరేష్,ఉండ మోదుగుల శ్రీను పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైకు సన్మానం



**ఖమ్మం సూర్య బ్యూరో :** ఉద్యోగ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ సత్తార్ ఎస్సై ఏసీపీ ప్రసన్న కుమార్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగా లలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఐ హనుక్, ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి నయన్ ప్రాణాలను కాపాడిన పూర్వ విద్యార్థులు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థికి వైద్య ఖర్చులు అందించి ప్రాణాలను కాపాడి మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థుల ఉద్దంత మిది. తూతక్క లింగన్నపేట గ్రామానికి చెందిన ఎస్.కె నయన్ ఏన్కూరు గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. మార్చి 23న అకస్మాత్తుగా ఊపిరితిత్తుల సమస్యతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే తల్లి ఆశా హైదరాబాదులోని వెల్నెస్ హాస్పిటల్ లో చేర్పించింది. వైద్యం అందించేందుకు చేతిలో చిల్లిగవ్వ లేక, దిక్కుతోచని స్థితిలో ఉన్న నయాన్ కు గురుకుల పాఠశాల అల్యూమిని పూర్వ విద్యార్థులు వైద్య ఖర్చుల కోసం సుమారు లక్ష 13వేల రూపాయలు అందజేసి చిన్నారి ప్రాణాలను కాపాడారు. ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన పూర్వ విద్యార్థులకు తల్లి ఆశా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన విద్యార్థి నయన్ ను ఆదివారం పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, ఆర్పినేని కృష్ణ, చారి, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీగా వున్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ఖమ్మం,(సూర్య బ్యూరో): ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ప్రొఫెసర్లు - 6, అసోసియేట్ ప్రొఫెసర్లు - 13, అసిస్టెంట్ ప్రొఫెసర్లు - 6, సీనియర్ రెసిడెంట్ - 18 లు ఉన్నట్లు ఆయన అన్నారు. ఇట్టి ఖాళీలను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన ఎంపిక చేయబడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఏప్రిల్ 3 న ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉదయం 10.00 గంటల నుండి వాక్ ఇన్ ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఖాళీలు, ఇతర వివరాలు కళాశాల వెబ్ సైట్ %షషష.స్త్రవిషెనిష్టుఎమ్ఖవి.స్త్రశీజ%, జిల్లా వెబ్ సైట్ %ష్ట్రజూం: నెష్టుఎఖవ్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ% నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్, ఆఫ్ లైన్ లోనూ స్వీకరిస్తారని ఆయన అన్నారు. దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి, నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆరికాయలపాడు విద్యార్థికి నవోదయ సీటు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** మండల ఎ రి ది. లో ని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన క ా ం ఎా టి వెంకటేశ్వరావు లావణ్య దంపతుల కుమారుడు కూరపాటి శ్రీశాంత్ ఆదివారం ప్రకటించిన జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో సీటు సాధించాడు.ఈ విద్యార్థి గత ఏడాది 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల ఫలితాల్లో కూడా ఏన్కూరు బాలుర గురుకుల విద్యాలయంలో సీటు సాధించిన సంగతి తెలిసిందే.అరికాయలపాడు లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఈ విద్యార్థి నవోదయ ప్రవేశ పరీక్షలో కూడా సీటు సాధించి తన ప్రతిభను కనబరిచాడు. నవోదయ సీటు సాధించిన శ్రీశాంత్ ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## సంత చైర్మన్ ఐలయ్యను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన నాయకులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 31) సింగరేణి గ్రామంలో పశువుల సంత వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్, సోసైటీ డైరక్టర్ అయిన అడ్డగోడ ఐలయ్యను సింగరేణి మండల నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు.ఆదివారం సింగరేణిలోకి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) శాలున సన్మానించారు.అడ్డగోడ ఐలయ్య ఇటివల హైదరాబాద్‌లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కాంగ్రెస్ పార్టీకి అవసరాల దృష్ట్యా పార్టీకి నష్టం కల్గించని వారి చేరికను స్వాగతించాలని ఎమ్మెల్యే సూచనతో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం ఫలికారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, నాయకులు సట్టు వీరభద్రం, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, బోడా సేట్రామ్, ఈరునాయక్, వినోద్, హచ్చు తదితరులు పాల్గొన్నారు.